# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
& **చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 318 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 31-12-2024 | వెల : .రూ. 5.00



## రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం



### • జనవరి 3న చర్చలకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,**

రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది. ఎస్‌కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్‌కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమీందర్ సింగ్ -మిగతా 2 లో



# మన్మోహన్ కు శాసన సభ ఘన నివాళి

### భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం

- ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సీఎం రేవంత్
- మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు
- ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు

**హైదరాబాద్,డిసెంబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన -మిగతా 2 లో



## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

- పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా
- కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్

**కరీంనగర్,డిసెంబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 -మిగతా 2 లో



## 2024 డిసెంబర్ విమానయానాలకు చీకటి నెల

- వివిధ ప్రాంతాల్లో ఏడు ఘోర ప్రమాదాలు
- ఏకంగా 240 మంది దుర్మరణం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
2024 ముగింపునకు చేరింది మరికొన్ని గంటల్లో కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ప్రపంచం మొత్తం సిద్ధమవుతోంది. అయితే, ఏడాది చివరి నెల డిసెంబర్ విమానయాన -మిగతా 2 లో

## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత
- డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం
- అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు

**హైదరాబాద్,డిసెంబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో -మిగతా 2 లో




# మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పీవీ



- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పీవి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానానికి ఆమోదం
- పీవికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. -మిగతా 2 లో



## మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు

**160,000 టెంట్లు, 150,000 టాయిటెట్లు, 1250 కిలోమీటర్ల పైపులైన్**

**మహాకుంభ్‌నగర్,**
జనవరి 13వ తేదీ నుంచి ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా జరగనున్నది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. గంగా, యమునా, సరస్వతీ నదీ సంగమ ప్రదేశంలో -మిగతా 2 లో

## తెలంగాలో పది మంది ఐపీఎస్‌ల బదిలీ

### 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ల బదిలీ




**హైదరాబాద్,**
తెలంగాణలో 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను -మిగతా 2 లో

# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

(మొదటి తరువాయి)

సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్‌ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్టిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ‚÷నాన్షియల్ డిస్టిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం‘ అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు‘ అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు.
దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

# మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పీవీ

(మొదటి తరువాయి)

కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్దాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్చపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా
సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టుఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ నిబద్ధతతో వచ్చారో అది ఫలించాలని కోరుకుంటున్నానని కేసీఆర్‌తో మన్మోహన్ అన్నారు. మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుందని, కర్మయోగిగా గుర్తించబడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత.. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన్మోహన్ సింగ్ నమ్మారు కాబట్టే.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దానిని తాము మర్చిపోం అని అన్నారు. మన్మోహన్ సింగ్ నిబద్ధతను గుర్తుచేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన తర్వాత ఆరు నెలలకు కేసీఆర్.. క్యాబినెట్ సహచరుడిగా డిసెంబర్ ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నానని, తమకు సమయం ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను తీసుకొస్తున్నానని, తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలకు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని 45 నిమిషాలు సమయమిచ్చారు. ఆయన గొప్పతనమేంటంటే.. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని ప్రధాని వద్దకు 2004, డిసెంబర్ 18న ఒక బృందాన్ని తీసుకెళ్తే, 45 నిమిషాలు సమయమిచ్చిన మన్మోహన్ సింగ్ గంటన్నరపాటు వారితో గడిపారు. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్ సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ కూడా, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంస్కరణల బాట నుంచి వెనక్కి తగ్గలేదు. ఆయన్ని మనం సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా అని పిలువవచ్చు. మన్మోహన్ కాదు ఈయన మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు.

## 2024 డిసెంబర్ విమానయానాలకు చీకటి నెల

(మొదటి తరువాయి)

చరిత్రలో 'చీకటి నెల'గా నిలిచింది. ఎందుకంటే డిసెంబర్ నెలలో ఏకంగా ఏడు ఘోరమైన విమాన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. మొత్తం ఏడు ప్రధాన ఘటనల్లో ఏకంగా 240 మంది మరణించడం కలచివేస్తోంది. ఈ ఒక్క నెలలో జరిగిన విమాన ప్రమాదాలు విమానయాన భద్రతపై పలు ప్రశ్నల్ని లేవనెతుతున్నాయి. దక్షిణ కొరియాలో ఆదివారం ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దాదాపు 179 మంది ప్రయాణికులు సజీవంగా దహనమయ్యారు. ల్యాండింగ్ అవుతున్న సమయంలో గేర్ పనిచేయకపోవడంతో విమానం వేగంగా రన్‌వేపై దూసుకువెళ్లి ఫెన్సింగ్ గోడను ఢీకొంది. వెంటనే విమానంలో మంటలు చెలరేగి అందులోని ఇద్దరు సిబ్బంది మినహా మొత్తం 179 మంది సజీవదహనం చెందారు. దక్షిణ కొరియా విమానయాన చరిత్రలోనే ఇది అత్యంత ఘోర ప్రమాదంగా భావిస్తున్నారు. డిసెంబర్ 25న అజర్‌బైజాన్ విమానం కూలిన ప్రమాదంలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. అజర్‌బైజాన్ రాజధాని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీకి బయల్దేరిన విమానాన్ని పొగమంచు కారణంగా కజకిస్థాన్‌లోని అక్టౌ విమానాశ్రయానికి మరలించారు. విమానం దానికి దగ్గర్లో ల్యాండ్ అవుతున్నప్పుడు పక్షి ఢీకొనడంతో కుప్ప కూలి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో విమానంలో 37 మంది అజర్‌బైజాన్ వాసులు, 16 మంది రష్యన్లు, ఆరుగురు కజకిస్థానీలు, ముగ్గురు కిర్గిస్థానీ పౌరులు ఉన్నారు. ఈ ఘటనలో 38 మంది దుర్మరణం పాలయ్యారు. 27 మంది గాయపడ్డారు. డిసెంబర్ 22న మూడు ప్రమాదాలు.. 19 మంది మృతి డిసెంబర్ 22న బ్రెజిల్‌లో సంభవించిన విమాన ప్రమాదంలో పది మంది ప్రాణాలు కోల్పోయారు. విదేశీ ప్రయాణికులతో వెళుతున్న ఓ బుల్లి విమానం ఆదివారం దక్షిణ బ్రెజిల్ టూరిస్ట్ సిటీ గ్రామాడోలోని దుకాణాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో విమానంలో పది మంది ఉండగా.. వారంతా ప్రాణాలు కోల్పోయారు. క్రిస్మస్ పండుగకు కొద్ది రోజుల ముందు ఈ ఘటన జరిగింది. అందరూ పండుగ కోసం ముస్తాబవుతున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం స్థానికుల్లో విషాదాన్ని నింపింది.

## మహాకుంభమేళాకు భారీ ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

జరిగే మహాకుంభ్‌కు లక్షల సంఖ్యలో జనం హాజరుకానున్నారు. పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు భారీ ఏర్పాట్లు చేశారు. రోడ్లు వెడల్పు చేసి, ఘాట్లను సమం చేసి, నది వద్ద టెంట్లు ఏర్పాటు చేసే అంశంలో కార్మికులు ఓ సైన్యంలా పనిచేస్తున్నారు. ప్రధాని మోదీ మన్‌కీ బాత్ ప్రోగ్రామ్‌లో దీనిపై మాట్లాడారు. ఐకమత్యానికి మహాకుంభ్ అని మోదీ ఆ ఈవెంట్‌ను వర్ణించారు. మహాకుంభ్ నుంచి తిరిగి వెళ్తూ.. ద్వేష, విభజన భావాన్ని వీడాలని సందేశం ఇచ్చారు. మహాకుంభ్ కా సందేశ్.. ఏక్ హెూ పూరా దేశ్ అని మోదీ అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభ్.. వచ్చే ఏడాది జనవరి 13వ తేదీన పౌశ పున్నమి రోజున ప్రారంభంకానున్నది. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో మహాకుంభ్ ముగుస్తుంది. ఆ పవిత్ర సమయంలో నదీ స్నానం చేసేందుకు దేశం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు ప్రయాగ సంగమం వద్దకు చేరుకుంటారు. ఈ ఏడాది మహాకుంభ్ సమయంలో సుమారు 40 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేస్తున్నారు. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. సుమారు లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్‌ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. సులభ స్నానాల కోసం తొమ్మిది పేవ్మెంట్ ఘాట్లు, ఏడు రివర్‌ఫ్రెంట్ రోడ్డు, 12 కిలోమీటర్ల తాత్కాలిక ఘాట్లను నిర్మిస్తున్నారు. ఏడు బస్టాండ్లను నిర్మిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వాంగసుందరంగా తీర్చేందుకు స్ట్రీట్ పెయింటింగ్స్ చేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి ప్రయాగ్‌రాజ్‌లో నదీ పరివాహక ప్రాంతం తగ్గిపోయింది.

# రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

(మొదటి తరువాయి)

పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్‌తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

# రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

(మొదటి తరువాయి)

మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చెడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మిాషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమిాషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించ నున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ క్రమంలో.. ప్రయాణికులు మెట్రో రైల్‌లో సేవ్ జర్నీ చేయాలని మెట్రో ఎండీ సూచించారు. మెట్రో రైల్ సేవలను ప్రత్యేక అకేషన్ పండుగలు టైంలో అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను పొడిగిస్తున్నట్టు తెలిపారు. మద్యం తాగి మెట్రోలో తోటి ప్రయాణికులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మెట్రో ఎండీ సూచించారు.

# తెలంగాలో పది మంది ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)




ప్రభుత్వం బదిలీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక బదిలీ అయ్యారు.

## తెలుగు పంచాంగం 31/12/2024, మంగళవారం

సమయ సమాచారం
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:48
తిథి
శుక్ల పక్ష పాడ్యమి
ప్రారంభం: డిసెంబర్ 31 ఉదయం 3:56
ముగింపు: జనవరి 1 ఉదయం 3:22
నక్షత్రం
పూర్వాషాఢ
ప్రారంభం: డిసెంబర్ 30 రాత్రి 11:57
ముగింపు: జనవరి 1 రాత్రి 12:03
శుభ సమయాలు
అమృతకాలం: ఉదయం 7:44 నుండి 9:21 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 5:38 నుండి 6:33 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:14 నుండి 12:55 వరకు
అశుభ సమయాలు
రాహు కాలం: మధ్యాహ్నం 3:03 నుండి 4:26 వరకు
యమగండం: ఉదయం 9:34 నుండి 10:56 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 9:01 నుండి 9:45 వరకు
రాత్రి 11:01 నుండి 11:53 వరకు
వర్జ్యం: ఉదయం 9:35 నుండి 11:11 వరకు

# ఘనంగా కొనసాగుతున్న పిరమిడ్ ధ్యాన వేడుకలు




**కద్దాల్, డిసెంబర్ 30(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ధ్యానంతో సకల సమస్యలకు పరిష్కారం. ప్రతి ఒక్కరూ శాఖాహార ప్రియులై ప్రతి రోజూ ధ్యానం చేయాలని ప్రపంచ ధ్యాన గురువు కీర్తిశేషులు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ కుమార్తె పరణిత పత్రీ, ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. కద్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామ సమీపంలో కైలాస పూరి మహేశ్వరం మహా పిరమిడ్ ప్రాంగణంలో ధ్యాన మహా యాగం మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో సోమవారం ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించిన పాతకాల సంగీత ధ్యానంలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా పత్రీజీ కూతురు పరిణిత పత్రీ మాట్లాడుతూ పత్రీజీ అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. సంసారంలోనే మనం జ్ఞానోదయం పొందుతారని, పత్రీజీ చెప్పేవారని గుర్తుచేసారు. సంసారం నుంచి ఆత్మజ్ఞానం వస్తుందని తెలియజేసారు, అహింసా పరమో ధర్మః అనేది బుద్దుడు ఇచ్చిన సూత్రమని



అన్నింటికన్నా ఉన్నతమైన ధర్మం అహింసా ధర్మమని తెలియజేసారు. అందరూ అహింసాతత్వంతో ఉండాలని, మనతో మనం కరుణతో ఉండాలని వివరించారు. అలాగే ఇతరులతో, మన కుటుంభసభ్యులతో కూడా అహింసాతత్వంతో ఉండాలని సూచించారు. పిరమిడ్ మాస్టరంటేనే ధ్యాని, శాకాహారి, అహింసా వాది అని తెలియజేసారు. అనంతరం కళాకారులు చేసిన నిత్య ప్రదర్శన



సాంస్కృతిక కార్యక్రమాలు, ధ్యానులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, హనుమంత రాజు, నిర్మలా దేవి, సాంబశివరావు, శ్రీరామ్ గోపాల్, రాంబాబు, బాలకృష్ణ, లక్ష్మీ ,మాధవి, దామోదర్, సాగర్, మధుమోహన్, మహేందర్ రెడ్డి , పిరమిడ్ మాస్టర్స్, పాల్గొన్నారు.

# కృష్ణా నది తీరంలో టెంపుల్ ఎకో రివర్ టూరిజం అభివృద్ధి



**అచ్చంపేట, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అచ్చంపేట మండల పరిధిలో కృష్ణా నది తీరంలో టెంపుల్ ఎకో రివర్ టూరిజం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కృషి అమోఘం. రూ 65 కోట్లతో ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్లాన్ చేయగా, అత్యధికంగా సోమశిలకు కేటాయించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, నల్లమలలోని అక్కమ్మ దేవి గృహాలు మొదలుకొని సలేశ్వరం మల్లెల తీర్థం, మద్దిమడుగు, ఆక్టోపస్ ఫరాబాద్ వ్యూ పాయింట్, ప్రతాపరుద్రుడి కోట వంటి ప్రదేశాలకు రూ 25 కోట్ల ప్రపోజల్ సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును గురించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వివరించారు.

# ఇతర కులాలను ఎస్సీ జాబితాలో చేర్చవద్దు

**– రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్**




**నాగర్ కర్నూల్, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలో బీసీ కురుమ మహర్షి మాయదారి యాదవులకు ఎస్సీ సర్టిఫికెట్ ఇస్తున్నారని మా దృష్టికి వచ్చినందున, దానికి సంబంధించి కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వోలకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అధికారులు దీనిపై స్పందిస్తూ, "రాష్ట్రంలో ఎక్కడ కూడా బీసీలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఎవ్వరికి ఇవ్వలేదు," అని వివరించారు. జెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, "ఇప్పుడున్న ఎస్సీ జనాభాకు అనుగుణంగా 28% రిజర్వేషన్ పెంచాలని, మా జనాభా దామాషా ప్రకారం మాకు రిజర్వేషన్లు పెంచాలని" వివరించారు. 'ఎస్సీలుగా ఉండే వాళ్లను ఎస్సీలుగా గుర్తించండి. వేరే కులం వాళ్లకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇస్తే భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతాం," అని హెచ్చరించారు. అదేవిధంగా, "రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ద్వారా నిధులు అదనంగా కేటాయించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో రాజకీయ నాయకుల జోక్యం తగదని, ఎస్సీ కుల గణన రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని, ఎస్సీల జనాభా ఎంత అనేది త్వరలో తెలుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పెంచే విషయంలో సానుకూలంగా ఉందని" జెట్టి వెంకటేష్ వివరించారు. మాల మానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు ఏ పర్వతాలు, గౌరవ అధ్యక్షులు జడ్పి చంద్రయ్య, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కురాకుల శ్రీనివాసులు, భాస్కర్, కురుమయ్య, రవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రమజీవుల దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ వందేళ్ళ పోరాటం

**–జిల్లా కార్యదర్శి విజయ రాములు**

**వనపర్తి,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

దేశంలో శ్రమజీవుల దోపిడీకి వ్యతిరేకంగా వందేళ్ళుగా సిపిఐ పోరాడుతూ వస్తోందని, ఎర్రజెండా నీడన చేరి పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు సోమవారం పిలుపునిచ్చారు. 100వ ఆవిర్భావ దినం సందర్భంగా నల్లగొండలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు వెళుతున్న వాహనాలను సోమవారం వనపర్తి అంబేద్కర్ చౌక్ లో జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కార్మిక రాజ్యం, సమసమాజ స్థాపన, దోపిడీ లేనిసమాజం నిర్మాణం కోసం సిపిఐ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్లో పురుడు పోసుకున్న సిపిఐ 2024డిసెంబర్ 26 నాటికి శత జయంతి జరుపుకుందన్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ జిల్లాలో100వ ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారని, జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయులపై పోరాడిందని,సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన తొలి పార్టీ సిపిఐ అన్నారు. స్వాతంత్ర పోరాటంలో సిపిఐ అత్యంత కీలక పాత్ర పోషించిందన్నారు. ప్రత్యేక




తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిందన్నారు. పోరాటంలో 4500 మంది అమరులయ్యారన్నారు. స్వాతంత్రానంతరం దేశంలో కార్మికుల శ్రమదోపిడి, భూస్వాములు, దొరల దౌర్జన్యానికి వ్యతిరేకంగా పేదలకు భూములు, ఇళ్ల స్థలాల పంపిణీ, రైతుకు గిట్టుబాటు ధర, కార్మికులకు కనీస వేతనం, మహిళలకు హక్కుల కోసం పనిచేస్తుందన్నారు. ఎర్రజెండా పోరాటాల వల్లనే పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను పాలకులు చేస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం పోరాటమేనని, సిపిఐ పోరాట జెండా కింద ఏకమై హక్కుల కోసం ప్రజలు పోరాడాలి అన్నారు. గ్రామ గ్రామాన పార్టీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. నల్గొండలో జరిగే భారీ బహిరంగ సభ సిపిఐ భవిష్యత్తు పోరాటాలకు దిశా నిర్దేశం చేస్తుందన్నారు. వనపర్తి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. జిల్లా నేతలు కళావతమ్మ, రమేష్ గోపాలకృష్ణ, శ్రీహరి, రాబర్ట్ ,మోష,సీఎన్ శెట్టి,శివ, జె చంద్రయ్య కృష్ణవేణి, గీత, భాస్కర్, మహేష్, బాలరాజు, చిన్న కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాల జెండా ఆవిష్కరణ చేసిన జిల్లా యూత్ అధ్యక్షుడు కడమంచి శేఖర్

**వనపర్తి,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

వనపర్తి పట్టణంలో బి జె హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం జాతీయ అధ్యక్షుడు కోడిగంటి నరసింహ వనపర్తి జిల్లా అధ్యక్షుడు విభూతి నారాయణ ఆదేశాల మేరకు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి 23 వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ ను వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షుడు కడమంచి శేఖర్ చేసారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి గగనం సతీష్ మాట్లాడుతూస్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వ పాలకులు బేడ బుడగ జంగం జాతిని విద్యా ఉద్యోగ రాజకీయ అన్ని రంగాల్లో అనగదొక్కినారు అని,ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు బేడ బుడగ జంగాలకు అందించాలనిఆయన డిమాండ్ చేశారు ఇప్పటికైనా బేడ బుడగ జంగం జాతి మేల్కొని మనం ఉద్యమాల,పోరాటంతో ప్రభుత్వం మెడలు వంచి



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఉన్న మన హక్కులను మన వాటను దక్కించుకోవాలి అన్నారు. అదేవిధంగా బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి స్థాపించి 23 సంవత్సరాలు కావస్తుందని ఈ హక్కుల పోరాట సమితి దేశవ్యాప్తంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాలలో జాతి బలోపేతం చేసుకున్నాం ఇకనుండి ఎంతో ఐక్యమత్యంతో ముందుకు సాగి అన్ని రంగాల్లో జాతిని అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ తో బేడ బుడగ జంగాలు కు 7% వాటా ఇవ్వాలని ప్రభుత్వాన్ని అయన కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి తిరుపతయ్య రాష్ట్ర కోఆర్డినేటర్ కడమంచి ఆనంద్ రాష్ట్ర ఉద్యోగ యూనియన్ నాయకులు తూర్పాటి సురేష్ జిల్లా కార్యదర్శి సిరివాటి మురళి జిల్లా నాయకులు విభూతి చంద్రయ్య అశ్వ వెంకటేష్ కడమంచి చంద్రమౌళి కడమంచి శివ యూత్ నాయకులు కొండపల్లి నీలకంఠం కొండపల్లి రాజు గగనం శంకర్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్యం జాతీయ అధ్యక్షుడు కోడిగంటి నరసింహ జిల్లా అధ్యక్షుడు విభూతి నారాయణ రాష్ట్ర నాయకులకు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్కరి స్వేచ్ఛకు భంగం కలిగించరాదు

**-ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలి**
**-వనపర్తి జిల్లా ఎస్పి రావుల గిరిధర్ రావు**



వనపర్తి,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో, ఏ ఒక్కరి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగకుండానిర్వహించుకోవాలని, ఈ నెల 31వ తేదీ రాత్రి మద్యం తాగి డీజే లను ఏర్పాటు చేసుకుంటే చట్టపరమైన కేసులు కడతామని, రోడ్ల పైకి వచ్చి, అల్లర్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, సోమవారము జిల్లా పోలీస్ కార్యాలయంలో వార్షిక నివేదిక సమర్పించిన సందర్భంగా ఆయన అన్నారు. రోడ్ల పైకి వచ్చి అల్లర్లు చేసే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. అల్లర్లకు ఆస్కారం లేకుండా, ప్రతి పోలీస్ ఆఫీసర్ డే అండ్ నైట్ అప్రమత్తంగా ఉండి అల్లరి చేసే వాళ్లను ముందస్తుగా హెచ్చరించాలని,న్యూ ఇయర్ పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. గ్రూపు పార్టీలు, అశ్లీల నృత్యాల ప్రదర్శనల నియంత్రణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎవరి పరిధిలో వాళ్ళు బాధితులు నిర్వహించాలని ఆయన అన్నారు.

## మర్రిజంగిరెడ్డికి మహా నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎమ్ పి లు



వనపర్తి,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :
మాజీ ఎం ఎల్ ఏ మర్రిజనార్ధన్ రెడ్డి తండ్రి మర్రిజంగిరెడ్డి దశదిన ఖర్మ సందర్భంగా నేరెళ్ళ గ్రామం తిమ్మాజీపేట మండలం వారి స్వగృహంలో జంగిరెడ్డీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డిలు ఘనంగా నివాళులు అర్పించారు.

# ఏపీలో 4 చోట్ల స్ట్రీట్ ఫుడ్ హబ్స్



అమరావతి, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్రంలో తిరుపతి, కడప, విజయవాడ, విశాఖ జిల్లాల్లో స్ట్రీట్ ఫుడ్ హబ్స్ తీసుకొస్తున్నట్లు కేంద్ర ఆయుష్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సహాయ మంత్రి ప్రతాపరావ్ జాదవ్ తెలిపారు. ప్రజలు తీసుకునే ఆహారం శుచి, శుభ్రత కలిగి నాణ్యతగా ఉండేలా దేశవ్యాప్తంగా వంద స్ట్రీట్ ఫుడ్ హబ్స్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆయన గుర్తుచేశారు. తిరుపతి కలెక్టరేట్‌లో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎఎస్ఎఐ), రాష్ట్ర ఆహారభద్రత ప్రమాణాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆహార భద్రత ప్రమాణాలపై తినుబండారాల చిరువ్యాపారులకు ఆదివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ ఆన్‌లైన్‌లో ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ రీజనల్ డైరెక్టర్ పంచమ్, రాష్ట్ర జాయింట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికల పర్వం రంగారెడ్డి జిల్లా సమావేశంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య



తుక్కుగుడ,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాబోయే స్థానిక ఎన్నికల్లో భాగంగా ఈరోజు తుక్కుగుడ లో జరిగిన సంస్థాగత ఎన్నికల పర్వం రంగారెడ్డి జిల్లా సమావేశంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి గార్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో షాద్ నగర్ నియోజకవర్గం నుండి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,దేపల్లి అశోక్ గౌడ్, హరి భూషణ్,బోయ కురుమయ్య మరియు తదితర ముఖ్య నేతలు మండలాధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమేందర్ రెడ్డి బూత్ కమిటీలు విజయవతంగా పూర్తయినందుకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు .అదేవిదంగా మండల కమిటీలకు కూడా సిద్ధం కావాలని కార్యకర్తలకు దిషానిర్దేశం చేసారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు



నాగర్ కర్నూల్, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నాగర్ కర్నూల్ జిల్లా పట్టణ పరిధిలో ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదులను స్వతహాగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 26 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌కు వినిపించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ వెంటనే ఆ ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని కడ్తాల్ సిఐ శివప్రసాద్



కడ్తాల్, డిసెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)
**ప్రజలు** ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని కడ్తాల్ సిఐ శివప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. మద్యం తాగి బండి నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. రోడ్లపై కేక్ కటింగ్, మద్యం సేవించి అల్లర్లకు పాల్పడడం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాలలో డీజేలు, సౌండ్ సిస్టంలు వినియోగిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సమేతంగా ఇళ్లల్లో జరుపుకోవాలని వారు అన్నారు.

## గుంటూరు గ్రామంలో పాఠశాలను సందర్శించిన మాజీ ఎంపీ పోతుగంటి రాములు



కల్వకుర్తి, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి మండల పరిధిలోని గుంటూరు గ్రామంలో నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సమస్యలను, పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయులతో మాట్లాడి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులతో మమేకమై వారి భవిష్యత్తు ఆలోచనలను ముఖాముఖి తెలుసుకున్నారు. విద్యార్థినులు బస్ సౌకర్యం పై తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిపై స్పందించి, పోతుగంటి రాములు కల్వకుర్తి ఆర్టీసీ డిఎం తో మాట్లాడి, తక్షణమే బస్సు ఏర్పాట్లు పరిశీలించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన నాయకత్వంలో వనపర్తి పోలీస్ శాఖ పనిచేస్తుంది

**-వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ రావు**



వనపర్తి,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
సమాజంలో శాంతిని నెలకొల్పడంతో పాటు నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటుందని, సమర్థవంతమైన నాయకత్వంలో వనపర్తి జిల్లా పోలీస్ పనిచేస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వార్షిక నివేదికను ఆయన వెల్లడించారు. నేరాలు తగ్గించేందుకు వివిధ రకాల చర్యలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు2538 కేసులు నమోదైనట్లు ఆయనతెలిపారు. 2023 తో పోలిస్తే 2024 లో కొన్త కేసుల సంఖ్య పెరిగినప్పటికీ త్వరితగతిన వాటిని చేదిస్తున్నామని మా దృష్టికి వచ్చిన ప్రతి కేసును పరిశీలించి పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నామని,ప్రతి విషయం లో చట్ట ప్రకారం కేసులు కడుతున్నామని నేరాలు జరగకుండా ఎక్కడికి అక్కడ మోటివేషన్ చేస్తున్నామని జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మున్సిపాలిటీలలో ఏప్పటికప్పుడు సోదలు నిర్వహిస్తూ ప్రతి విషయానికి స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేశామని జిల్లాలో హైవే 44 లో ప్రమాదాలు జరిగే కేంద్రాలను గుర్తించామని పట్టణాల్లో కూడా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నామని మా పోలీస్ సిబ్బంది ఈ ఏడాదిచక్కగా తమ బాధితులు నిర్వహించినందుకు అభినందిస్తున్నానని ఆయన అన్నారు.

# అమరజీవి కోసం ఆమరణ దీక్షకు బోనాల శ్రీనివాస్

హైదరాబాద్, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడంపై ప్రజా ఏక్తా పార్టీ అధినేత బోనాల శ్రీనివాస్ తన గళాన్ని మరింత ధారాళంగా వినిపిస్తున్నారు. ఈ చర్యను ఆయన తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యంగా, తొందరపాటుగా అభివర్ణించారు. ముఖ్యంగా, ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డికి ఓ గట్టి సందేశం పంపిస్తూ, తెలుగు ప్రజల గౌరవానికి నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బోనాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు, భారతదేశ చరిత్రలోనే కాకుండా, తెలుగువారిలో అమరంగా నిలిచే వ్యక్తి. ఆయన త్యాగం వల్లే తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కలిగిందని, అలాంటి మహనీయుడి పేరు తొలగించడం తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చెరగని మచ్చ అని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తోంది. పొట్టి శ్రీరాములు పేరు



తొలగించడం ప్రజా ఆత్మగౌరవంపై నేరుగా దాడి అని బోనాల శ్రీనివాస్ తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని పునర్ సమీక్షించి, పొట్టి శ్రీరాములు పేరును యథాతథంగా కొనసాగించకపోతే, జనవరి 26వ తేదీ నుంచి ఆమరణ దీక్ష చేపడతానని బోనాల శ్రీనివాస్ ఘాటుగా ప్రకటించారు. ప్రజల గళం వినిపించే వరకు నా పోరాటం ఆగదు అని ఆయన స్పష్టం చేశారు. దీక్షా స్థలం కిషన్ గంజ్ లోని ప్రజా ఏక్తా పార్టీ కార్యాలయం అని వెల్లడించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి నిలువెత్తు చిహ్నమైన పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత రేకెత్తించే ప్రమాదం ఉంది. తెలుగు ప్రజల మనోభావాలను ద్రోహం చేసిన ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నడూ క్షమించరు. ఈ నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే, దీని ప్రతిఫలం ప్రభుత్వం భవిష్యత్‌లో ఎదుర్కోవాల్సి వస్తుంది అని శ్రీనివాస్ ఘాటుగా హెచ్చరించారు. బోనాల శ్రీనివాస్ తన ఉద్యమాన్ని ప్రజల మద్దతుతో మరింత బలపరిచేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ నిర్ణయం వెనక్కి వెళ్లేది లేదని ప్రభుత్వం భావిస్తే, ప్రజా గర్జనను ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆయన స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల పేరు తొలగించడం ప్రభుత్వానికి తక్షణమే పునర్ సమీక్షకు క్షణికంగా కనిపించే విషయం కాకపోయినా, దీని ప్రభావం భారీగా ఉంటుందని గుర్తించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ముఖ్యమని ఆయన తెలిపారు. తెలుగు ప్రజల గౌరవం కాపాడటంలో విఫలమైన ప్రభుత్వం చరిత్రలో నిలిచేది మంచిపేరుతో కాదు అని బోనాల శ్రీనివాస్ హెచ్చరించారు.

# జంగి రెడ్డి దశదినకర్మకు హాజరైన మాజీ ఎంపీ



నాగర్ కర్నూల్, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నాగర్ కర్నూల్ జిల్లా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి జంగి రెడ్డి దశదినకర్మ పూజా కార్యక్రమం నేరెళ్ల పెల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పోతుగంటి రాములు, మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులను కలసి, జంగి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకుడు మెట్టుపల్లి పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# జనవరి విడుదల..వచ్చే నెలలోనే కులగణన సర్వే రిపోర్ట్ బయటకు..!

-ఎస్సీ వర్గీకరణ కమిషన్ రిపోర్ట్ కూడా.. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రకటన

-రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు.. జాబ్ నోటిఫికేషన్లు అప్పుడే



హైదరాబాద్,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కొత్త ఏడాది మొదటి నెలలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటనలు చేయనున్నది. ముఖ్యమైన, సున్నితమైన అంశాలకు సంబంధించి ఎలాంటి నిర్ణయాలు ప్రకటిస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. ప్రధానంగా వచ్చే నెలలోనే కుల గణన సర్వే రిపోర్ట్ను ప్రభుత్వం రిలీజ్ చేయనున్నది. దాంతోపాటు స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనున్నది. అలాగే, ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన వన్ మ్యాన్ కమిషన్ కూడా వచ్చే నెలలోనే రిపోర్ట్ను ప్రభుత్వానికి సమర్పించనున్నది. దీని ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చేపట్టి.. ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు కేటాయించనున్నారు. ఈ రిపోర్ట్ వస్తే జాబ్ క్యాలెండర్ ప్రకారం కొత్తగా నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున రిక్రూట్మెంట్ ఏజెన్సీలు రెడీగా ఉన్నాయి. వీటితోపాటు రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత లబ్ధిదారులను ఎంపిక చేసి.. ఇండ్లకు ముగ్గు పోయడం వంటి ముఖ్యమైన నిర్ణయాలన్నీ జనవరి నెలలో ఉండడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

**కుల గణన, ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్స్ సిద్ధం!**

కుల గణన సర్వేలో భాగంగా రాష్ట్రంలో ఉన్న ఇండ్ల నుంచి దాదాపు 97 శాతం మేర వివరాలు సేకరించినట్టు తెలిసింది. ఈ డేటా మొత్తం డిజిటలైజేషన్ చేశారు. ఇప్పుడు రిపోర్ట్ తయారు చేస్తున్నారు. అన్ని వివరాలు కాకుండా.. అవసరమైన వాటిని ప్రభుత్వం బయట పెట్టనున్నది. ఇక బీసీ డెడికేటెడ్ కమిషన్కు కూడా ఎంత వరకు సమాచారం అవసరం పడుతుందో అంతే ఇవ్వనున్నారు. ఆ తర్వాతే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత రానున్నది. ఇదిలా ఉంటే ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం వన్ మ్యాన్ కమిషన్ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ కూడా జనవరిలోనే రిపోర్ట్ ఇవ్వనున్నది. ఈ రిపోర్ట్ వచ్చిన తర్వాతే కొత్త నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఎస్సీ వర్గీకరణపై రిపోర్ట్ వచ్చాక.. కొత్త రోస్టర్తో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ ఇచ్చేందుకు రిక్రూట్మెంట్ ఏజెన్సీలు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిసింది. జనవరిలో ప్రక్రియ పూర్తయితే ఫిబ్రవరి నెల మొదటి వారంలోనైనా ఇచ్చే చాన్స్ ఉందని అంటున్నారు.

**ఇదే నెలలో మరో మూడు..**

గత కొంత కాలంగా నానుతూ వస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటివి కూడా జనవరిలోనే మొదలు కానున్నాయి. రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని సంక్రాంతి తర్వాత ఇవ్వనున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల వడపోత నడుస్తున్నది. అందులో నుంచి అర్హుల్లో మొదటి విడత లబ్ధిదారుల లిస్ట్ ను రిలీజ్ చేయనున్నారు. సంక్రాంతి తర్వాత వచ్చే మంచి రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. వీటితోపాటు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కూడా వచ్చే నెలలోనే మొదలుపెట్టనున్నారు. వీటన్నింటికి సంబంధించి త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో నిర్ణయాలు తీసుకోనున్నట్టు తెలిసింది.

# నలుమూలల్లో.. ఆధ్యాత్మికత వెల్లివిరియాలి

-షాద్ నగర్ పట్టణ బిఆర్ఎస్ యువ నేత నందారం అశోక్ యాదవ్

-శివాలయం హనుమాన్ దేవాలయాల నిర్మాణం కోసం భారీ విరాళం

-రూ. 3 లక్షల 69 వేలు అందజేత



షాద్ నగర్,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
సమాజంలో అన్ని చోట్లలో ఆధ్యాత్మికత వెల్లి విరియాని షాద్ నగర్ పట్టణ బిఆర్ఎస్ యువ నేత నందారం అశోక్ యాదవ్ ఆకాంక్షించారు. షాద్ నగర్ పట్టణంలోని గుండుగేరి కాలనీ పెదజానంపేట (ఫరూక్ నగర్) లో గ్రామస్తులు నూతనంగా నిర్మిస్తున్న శివాలయం, హనుమాన్ దేవాలయాల నూతన నిర్మాణం కోసం షాద్ నగర్ పట్టణ బిఆర్ఎస్ యువ నేత నందారం అశోక్ యాదవ్ భారీ విరాళాన్ని ప్రకటించారు. 3 లక్షల 69 వేల రూపాయలను ఆలయనిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ.. సమాజంలో భక్తి ఆధ్యాత్మిక చింతన ఎక్కువ పెరిగినప్పుడే శాంతి సామరస్యం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు డబ్బు సంపాదిస్తారని దానిని సన్మార్గంలో ఖర్చు చేసిన నాడే జీవితానికి సార్ధకత లభిస్తుందని అన్నారు. ప్రపంచంలో ఎవరు ఎంత పెద్ద కుబేరులు ఉన్నా వారు చేసే మంచి పనులకే విలువ ఉంటుందని, పెద్ద ఎత్తున ఆస్తులు నగ నట ఆడంబరాలు చేస్తున్నవారు ఒకసారి సమాజంలో మంచి కార్యక్రమాల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. జానంపేటలో శివాలయం హనుమాన్ దేవాలయాల ఏర్పాటుతో ఆధ్యాత్మిక శోభ ఉంటుందని అన్నారు. సమాజంలో గుడి బడి రెండు చాలా కీలకమని అందుకే నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి కూడా 10 లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శీలం యాదయ్య, గొడుగు జంగయ్య, శీలం నర్సిములు, గుండు శివరాములు, గుండు అశోక్, శీలం శ్రీను, కుర్వ రాజశేఖర్, శీలం శ్రీను, శీలం శ్రీకాంత్, నక్కల శ్రీకాంత్ గౌడ్, పేపర్ శివ, చందర్ నాయక్ , సాయి, రాజేష్ నాయక్ , గొడుగు బిక్షపతి, కుర్వ మల్లేష్, కుర్వ సురేష్, కుర్వ వేణు, గుండు మల్లేష్, గుండు మహేష్, గుండు శ్రీకాంత్, శీలం సాయి, కుర్వ నందు, మహేందర్, పవన్, గణేష్, అంజనేయులు, యాదగిరి మరియు కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు..

## డబుల్ బెడ్ ఇండ్ల అప్పగింపునకు నిరసన

కల్వకుర్తి, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్పగింపునకు సోమవారం లబ్ధిదారులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద వంటవార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి, "ఫిబ్రవరి 1వ తేదీ లోపు లబ్ధిదారులకు ఇల్లు అప్పగిస్తామని," హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు

## కల్వకుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

కల్వకుర్తి, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి పట్టణంలో ఈరోజు కొత్త కాటన్ మిల్లు వద్ద సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మోటర్ సైకిల్ పై కల్వకుర్తి వైపు వస్తున్న ఇద్దరు యువకులు అదుపు తప్పి కిందపడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను కల్వకుర్తి పట్టణానికి చెందిన శ్రీనాథ్ (17) మరియు భాను (16) గా గుర్తించారు. మృతులను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డిప్యూటీ సీఎం పవన్‌తో సమావేశమైన దిల్‌రాజు




అమరావతి, డిసెంబరు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రముఖ నిర్మాత దిల్‌రాజు డిప్యూటీ సీఎం పవన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గేమ్ ఛేంజర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు పవన్‌కల్యాణ్‌ను ఆహ్వానించడం జరిగింది. సినిమా టికెట్ రేట్ల అంశంతో పాటు సినీ పరిశ్రమకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరిగింది. విజయవాడలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## ఆర్టీసీ బస్సుల సమస్యలు పరిష్కరించాలని డిపో మేనేజర్ వినతి



ఇబ్రహింపట్నం డిసెంబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యాచారం మండలం నక్కర్త మేడిపల్లి గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు రవీందర్ గుప్తా పి ఆర్ జి ఫౌండేషన్ అధ్యక్షులు ఈరోజు ఇబ్రహీంపట్నం డిపో బస్సు కందుకూరు నుండి ఉప్పల్ పోతున్న బస్సులు ఇబ్రహీంపట్నం కందుకూరుగా నడపాలని వయా కుర్మిద్ద గ్రామానికి వచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది. మరియు మేడిపల్లి నైట్ హాల్ట్ బస్సు కరోనా సమయంలో రద్దయిన బస్సులు పునర్ ప్రారంభించాలని కోరగా సర్వే చేసి ప్రారంభిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరు రవీందర్ గుప్త కుర్మిద్ధ గ్రామానికి చెందిన మల్కాపురం శివశంకర్ ఉన్నారు.

## ఇస్రో మరో అరుదైన ఘనత - నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ సీ-60



శ్రీహరికోట, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ప్రతిష్టాత్మక ప్రయోగం విజయవంతంగా పూర్తి చేసింది. సోమవారం (డిసెంబరు 30) రాత్రి 10 గంటల 15 సెకన్ల సమయంలో పీఎస్ఎల్వీ సీ-60 ను ప్రయోగించింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరి కోట నుంచి ఈ ప్రయోగం చేపట్టారు. తొలుత సోమవారం రాత్రి 9.58 గంటలకు అనుకున్నా, అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ కారణంగా 10 గంటల 15 సెకన్లకు ఈ ప్రయోగాన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని ఇస్రో చైర్మన్ ఎస్. సోమ్నాథ్ వెల్లడించారు. స్పేస్ క్రాఫ్ట్ డాకింగ్, అన్లాకింగ్ టెక్నాలజీ అభివృద్ధి మరియు ప్రదర్శన పీఎస్ఎల్వీ సీ-60 మిషన్ ప్రధాన లక్ష్యంగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# తెలంగాణా ప్రజా ప్రతినిధుల సిఫార్సులకు టీటీడీ ఓకే

**-వారానికి రెండు లేఖలకు అనుమతి**
**-ముఖ్యమంత్రి రేవంత్ కి ఏపీ సీఎం చంద్రబాబు లేఖ**




**హైదరాబాద్,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** :గత సంప్రదాయం ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు ఇచ్చే సిఫార్సు లేఖలపై తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి, ఆర్జిత సేవలకు అవకాశం కల్పించాలన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. తిరుమల శ్రీవారి ఆలయంలో దర్శనాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల (ఎంపీ/ఎమ్మెల్సీ/ఎమ్మెల్యే) సిఫారసు లేఖలను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నామని తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రికి ప్రత్యుత్తరం రాశారు. తెలంగాణ ప్రజలకు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారితో వందల సంవత్సరాలుగా విడదీయరాని ఆధ్యాత్మిక అనుబంధం ఉందని, తెలంగాణ నుంచి ప్రతి రోజూ వేలాది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని, ఈ సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాసిన లేఖలో గుర్తుచేశారు. సంప్రదాయం ప్రకారం తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులు ఇచ్చే విజ్ఞాపనల మేరకు స్వామి వారి దర్శనానికి, ఆర్జిత సేవలకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి ఆ లేఖలో కోరారు. శ్రీవారి దర్శనానికి అనేక రాష్ట్రాల నుంచి వచ్చే సామాన్య భక్తుల సౌకర్యం, రద్దీ, సులభంగా దర్శనం కలిగించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని, తెలుగు జాతి సత్సంబంధాల నేపథ్యంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై అనుమతులు మంజూరు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు. ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ నుంచి ప్రతివారం ఏదైనా రెండు రోజుల్లో (సోమవారం నుంచి గురువారం వరకు) వీఐపీ బ్రేక్ దర్శనం (రూ.500/- టికెట్) కొరకు రెండు లేఖలు, స్పెషల్ ఎంట్రీ దర్శన్ (ఎస్ఈడీ) (రూ. 300/- టికెట్) కొరకు రెండు లేఖలు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రతి లేఖతో ఆరుగురు భక్తుల వరకు దర్శనానికి సిఫారసు చేయొచ్చని చంద్రబాబు నాయుడు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# జనవరి 3న ప్రారంభం కానున్న 'నుమాయిష్'..

**-నాంపల్లి బిగ్గెస్ట్ ఎగ్జిబిషన్ ప్రత్యేకతలివే..**



**హైదరాబాద్,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఏటా కన్నులపండుగగా సాగే 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్)కు ఏర్పాట్లు పూర్తి చేసింది తెలంగాణ ప్రభుత్వం. దేశంలోనే అతిపెద్దదైన ఈ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరం జనవరి 1న నాంపల్లి గ్రౌండ్‌లో వేడుకగా నిర్వహిస్తారు. కానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వారం రోజులు సంతాపదినాలుగా ప్రకటించడంతో ఈసారి జనవరి 3కి వాయిదా పడింది. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌లు హాజరుకానున్నట్లు సమాచారం. హైదరాబాద్ నగరవాసులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఎంతో ఇష్టమైన ఎగ్జిబిషన్ నుమాయిష్‌కు.. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతి లభించింది. ప్రతి సంవత్సరం కనీసం 25 లక్షల మంది సందర్శకులు ఈ ప్రదర్శనకు తరలివస్తుంటారు. షెడ్యూల్ ప్రకారం ఏటా 46 రోజుల పాటు సాగే ఈ ప్రదర్శన ఈసారి 44 రోజులే జరగనుంది. ఇప్పటికే నాంపల్లి గ్రౌండ్స్‌లో ఎగ్జిబిషన్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు నిర్వాహకులు. నుమాయిష్ ద్వారా ఈసారి 10వేల మంది లబ్ది పొందబోతున్నారు. నాంపల్లి గ్రౌండ్స్‌లోని 26 ఎకరాల్లో ఏర్పాటు అయ్యే నుమాయిష్‌లో.. ఈసారి దాదాపు 2300 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. ఇందులో కళాత్మక వస్తువులు, వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్స్, పిల్లలకు టాయ్స్, ప్లే థీమ్స్, ఫుడ్ కోర్టులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు ఇంకా రకరకాల వస్తువులు ప్రదర్శిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపారులు ఈ ఎగ్జిబిషన్‌లో స్టాళ్లు నిర్వహిస్తుంటారు. ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న వారికి స్టాళ్ల కేటాయింపు పూర్తయినట్లు ఎగ్జిబిషన్ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్‌లో ఈసారి కొన్ని ప్రత్యేకతలు ఉండబోతున్నాయి. అవేంటంటే, జనవరి 6న మహిళలకు, జనవరి 31న పిల్లలకు స్పెషల్ డేలుగా కేటాయించారు. వాటర్‌కలర్ పెయింటింగ్స్, రంగోలి, ఫ్లవర్ అరేంజ్‌మెంట్స్, మెహందీ పోటీలు ఉండనున్నాయి. సందర్శకులు ఎంట్రీ అయిన 45 నిమిషాల వరకూ ఉచిత వైఫై సదుపాయం కల్పించనున్నారు నిర్వాహకులు. 'ఎగ్జిబిషన్ యాప్' ద్వారా ముఖ్యమైన సమాచారం తెలుసుకోవచ్చు. ఇంకా, సందర్శకుల సేఫ్టీ దృష్టిలో పెట్టుకుని హెల్త్‌కేర్ ప్రైమరీ సర్వీసెస్ ఉండనున్నాయి. నుమాయిష్ వెళ్లేవారి కోసం ప్రత్యేక బస్సులు నడపనుంది. మెట్రోలో వెళ్లాలనుకునేవారు గాంధీభవన్‌లో దిగి అక్కడి నుంచి 5 నిమిషాల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ చేరుకోవచ్చు. ఎంట్రీ టికెట్ ధర రూ.50లుగా నిర్ణయించారు. పిల్లలకు ఉచితం. శని, ఆదివారాల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి 11 గంటల వరకూ తెరిచి ఉంటుంది. మిగిలిన రోజుల్లో రాత్రి 10.30 వరకూ ఉంటుంది. మహిళల కోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసింది ప్రభుత్వం..

# ఈ ఏడాది జమ్మూ కశ్మీర్‌లో 75 మంది ఉగ్రవాదులు హతం



**జమ్మూ కశ్మీర్, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఈ ఏడాది జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు 75 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితులు ఇంకా భిన్నంగా ఉన్నాయి. గతంలో ఆ రాష్ట్రంలో ఆర్టికల్ 370ని రద్దు చేసినప్పటికీ, కాల్పుల మోత మాత్రం ఆగడం లేదు. ఆర్మీ ఉన్నతాధికారులు ఆదివారం వెల్లడించిన వివరాల ప్రకారం, హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది విదేశీయులని తెలిపారు.

## లిటిల్ స్కాలర్స్ స్కూల్లో ఘనంగా ట్రెడిషనల్ డే



**ఆమనగల్లు, డిసెంబరు 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆమనగల్లు పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్లో సెల్ఫ్ గవర్నింగ్ డే మరియు ట్రెడిషనల్ అండ్ కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా చక్కటి అలంకరణతో ఉపాధ్యాయులుగా వివిధ హోదాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెల్ఫ్ గవర్నమెంట్ డే లో ప్రిన్సిపల్ గా పి వైష్ణవి, కరస్పాండెంట్ గా పవన్ కుమార్, చైర్మన్‌గా భార్గవి, డైరెక్టర్ గా కిషోర్, ఆరోగ్య శాఖ మంత్రిగా క్రిస్టినా, కలెక్టర్లుగా జి. యుక్తిక మరియు ఆర్. శృతి లతో 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కల్చరల్ అండ్ ట్రెడిషనల్ ఫెయిర్ లో 140 మంది విద్యార్థులు దేవతామూర్తులుగా, జాతీయ నాయకులుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, వివిధ సాంప్రదాయ దుస్తుల్లో, వివిధ వృత్తుల వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజి గౌడ్, డైరెక్టర్ సావిత్రి, కరస్పాండెంట్ సుజాత, అకాడమిక్ అడ్వైజర్ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు చెన్నయ్య గౌడ్, హైమావతి, శ్రీజన్య, మమత, శ్రీశైలం, నవ్య, ఉష, మౌనిక, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీ మరియు 2025 క్యాలెండరు ఆవిష్కరణ..



**షాద్ నగర్,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** షాద్ నగర్ పట్టణం లో పెన్షనర్స్ భవన్ లో 2025 సంవత్సర డైరీ మరియు క్యాలెండర్లను ఏ టి ఓ శ్రీ బాలరాజ్ ఎస్ టి ఓ శ్రీ మహేష్ డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏటీవో మరియు ఎస్ టి ఓ మాట్లాడుతూ పెన్షనర్స్ యొక్క సమస్యలను మా పరిధిలో ఉన్నవి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షనర్స్ యొక్క సమస్యలపై చర్చించి పరిష్కరించాలని అధ్యక్షులు రామారావు కోరారు ప్రధాన కార్యదర్శి ఎం జనార్ధన్ ఉద్యోగులకు పెన్షనర్స్ కు మరియు జర్నలిస్టులకు నగదు రహిత వైద్యమును ప్రభుత్వ గుర్తింపు పొ%శీ%దిన అన్ని దవాఖనాలలో వైద్య సౌకర్యాన్ని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ గౌడ్ నాగేష్ మొగులయ్య ఎం నరసింహులు మరియు సభ్యులు అబ్దుల్ గఫార్ జంగారెడ్డి వీరభద్రప్ప సాయన్న గోపాల్ రావు వెంకటన్న మొనప్ప కృష్ణయ్య చంద్రారెడ్డి నరసింహులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ..

**-ప్రజా సమస్యల సత్వరనే పరీక్షించాలని అధికారులకు ఆదేశాలు..**
**-జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి..**



**రంగా రెడ్డి,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజావాణికి (50 ) ఫిర్యాదులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (50) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ - 31, పిడి హౌసింగ్ %-% 10, డీపీఓ-02, మున్సిపల్-02, ల్యాండ్ ప్రొటెక్షన్ 02, విద్యుత్తు -01, ఎండోమెంట్ 02, మొత్తం 50 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..


# యువత క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలను సాధించాలి..

**- షాద్నగర్ (డిఐ) డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం**
**-కమ్మదనంలో విజయవంతం అయిన షాద్ నగర్ బ్లాక్ క్రీడలు**



**షాద్ నగర్ :-(నీలగిరి ఎక్స్ ప్రెస్):** యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ, క్రీడల్లో రాణించి దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ (డిఐ) డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం కమ్మదనం సోషల్ వెల్ఫేర్ మైదానంలో మై భారత్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం, సోమవారం షాద్‌నగర్ స్థాయి వాలీబాల్. కబడ్డీ. 100 మీటర్ల పరుగు పందెం. బాడ్మింటన్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రిడల పోటీలను షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం ముఖ్యఅతిథులుగా హాజరై పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. రెండు రోజుల నుండి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఉత్సాహబరితంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో 1.చెన్నగల జాన్ స్ట్రైకర్ టీం నందిగామ. 2.ప్రశాంత్ టీం చేగూర్ లు గెలుపొందగా కబడ్డీ క్రీడలో కమ్మదనం గ్రూపు సోషల్ వెల్ఫేర్ టీం యువతులు, పరుగు పందెంలొ అబ్దుల్, గౌతమి, తరుని, ప్రతిభను కనపరచారు. బాడ్మింటన్ లొ సందీప్, ఇమ్రాన్, వైష్ణవి మేఘన. విజేతలుగా నిలిచారు. సోమవారం సాయంత్రం క్రీడల ముగింపు కార్యక్రమంలో షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్సై బలరాం ప్రిన్సిపాల్ విద్యులత పాల్గొని విజేతలకు బహుమతులు, ధృవీకరణ పత్రాలను, క్రీడా సామాగ్రి కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రతీనిది దాసరి శ్రీశైలం, పిఈటి నర్మద, కేశంపేట్ మాజీ ఎన్ వై కే కో ఆర్డినేటర్ లిపోచమోని రమేష్ యాదవ్, తుమ్మల జగన్ యాదవ్, సిడి తాండ, చేగుర్. నందిగామ,షాద్‌నగర్, కమ్మదనం. కేశంపేట, క్రీడాభిమానులు క్రీడాకారులు పాల్గొన్నారు.ం

# మద్యం షాపులో దొంగతనానికి వచ్చి ఫుల్లుగా మద్యం తాగి నిద్ర పోయిన దొంగ



**మెదక్,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నార్సింగిలోని కనకదుర్గ వైన్స్ లో ఘటన.ఆదివారం రాత్రి వైన్ షాపు మూసేసి ఇంటికి వెళ్లిన యజమాని. దొంగతనానికి వచ్చి కౌంటర్ లో నగదు, మద్యం బాటిళ్లు ఓ సంచిలో మూట కట్టుకున్న దొంగ.దొంగతనం తర్వాత వెళ్ళేటప్పుడు మద్యం తాగడంతో మత్తులోనే నిద్రపోయిన వైనం.సోమవారం షాపు తెరిచి చూడగా వైన్ షాపులో నిద్రపోయి ఉన్న దొంగ.

# లైంగిక దాడి ఘటన నేపథ్యంలో గవర్నర్‌ను కలిసిన నటుడు విజయ్



చెన్నై, 30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి ఘటన తమిళనాడులో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. వివిధ పార్టీలు, సంఘాలు అన్నా యూనివర్సిటీ ముందు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఘటనకు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ తమిళగ వెట్రి కజగమ్ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని కలిశారు. రాష్ట్రంలోని పరిస్థితుల నేపథ్యంలో లైంగిక దాడి ఘటనపై మాట్లాడేందుకే విజయ్ గవర్నర్‌ను కలిసినట్లు తెలుస్తోంది. అయితే నటుడు విజయ్ ఈ లైంగిక దాడి ఘటనపై ఇప్పటికే స్పందించారు. అన్నా యూనివర్సిటీ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, చాలా బాధించిందని నటుడు విజయ్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారని, నిందితుడిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాను ప్రభుత్వాన్ని కోరానని, ఈ ఘటనలో ఇంకా ఎవరి హస్తమున్నా తగిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశానని ఆయన తన పోస్టులో తెలిపారు.

# కుంభమేళాకు ప్రత్యేక రైలు ప్యాకేజీలు



హైదరాబాద్, 30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లాలనుకునే వారకి దక్షిణమధ్యరైల్వే గుడ్ న్యూస్ తెలిపింది. ఇప్పటికే ప్రయాగ్ రాజ్ లో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. గంగా.. యమునా.. సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం చేస్తే జన్మ .. జన్మల పాపాల నుంచి విముక్తి లభిస్తుందని హిందువులు నమ్ముతుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లే భక్తులకు ఐఆర్‌టిసి ప్రత్యేక ప్యాకేజీని ప్రవేశపెట్టింది.కుంభమేళా టూర్ ప్యాకేజీలో 8 రోజుల ( 7 రాత్రులు) పర్యటనలో మూడు పుణ్య క్షేత్రాలను సందర్శించుకోవచ్చు. సికింద్రాబాద్ నుంచి బయలు దేరే ఈరైలు తెలుగు రాష్ట్రాల మీదుగా కాశీ.. అయోధ్య.. ప్రయాగ్ రాజ్ వెళ్తుంది. జనవరి 19 తేదీన సికింద్రాబాద్ లో ఈ ట్రైన్ ప్రారంభమవుతుంది. ఈ ట్రైన్ లో మొత్తం 576 సీట్లు ఉండగా వాటిలో స్లీపర్ 320.. థర్డ్ ఏసీ 206.. సెకండ్ ఏసీ 50 ఉన్నాయి. సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్లలో బోర్డింగ్.. డీబోర్డింగ్ కు అవకాశం ఉంటుంది.

# ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి

## యువతకు ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ హెచ్చరిక



హైదరాబాద్,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయని టీజీఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ అన్నారు. కాసులకు కక్కుర్తిపడి వాటికి ప్రచారం చేయొద్దని సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఆయన సూచించారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావొచ్చని.. ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో విడుదల చేసే వీడియోల వల్ల అమాయకులు ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి బానిసలవుతున్నారు. బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. స్వలాభం కోసం ప్రజాశ్రేయస్సును విస్మరించడం ఎంత వరకు సమంజసం? సమాజ క్షేమం పట్టని మీ పెడధోరణులు క్షమించరానివి. కష్టపడకుండానే కాసులు పోగేసుకోవాలన్న ఆలోచన అనర్థమని యువత గుర్తించాలి. స్వార్థ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి. ఇలాంటి సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండండి' అని సజ్జనార్ పేర్కొన్నారు.


# విద్యార్థులపై లాఠీఛార్జి అమానుషం

## -చలికాలంలో జల ఫిరంగులు ప్రయోగిస్తారా
## -బీహార్ ఘటనపై మండిపడ్డ ప్రియాంక



న్యూఢిల్లీ,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
బీహార్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇంజిన్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఈ చలిలో విద్యార్థులపై జలఫిరంగులు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తంచేశారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. వారిని అడ్డుకోవడానికి పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. బిహార్‌లో మూడు రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండుసార్లు విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్‌లు, పేపర్ లీక్‌లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం మరిచిపోయిందన్నారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతుంటే సహించలేక వారిని అణచివేయడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా బాధాకరమని అన్నారు. 'బీపీఎస్సీ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా దారుణం. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. బయటకు వచ్చిన వీడియోలను చూస్తుంటే వారెంత బాధను అనుభవించారో అర్థమవుతోంది' అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇది నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణ అన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ సంఘటనను నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యువతతో పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం ప్రభుత్వ నియంతృత్వాన్ని మరోసారి ప్రజలకు తెలియజేసిందని అన్నారు. విద్యార్థిగా ఎన్నో ఉద్యమాలు చేసి.. సీఎం స్థాయికి ఎదిగిన నీతీశ్ కుమార్ ప్రభుత్వం నుంచి ఈ ప్రవర్తనను తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. విద్యార్థులతో అధికారులు చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ల్లో అవకతవకల విషయంలో ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగారు. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ విద్యార్థులకు పూర్తి మద్దతును ప్రకటించారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో కిశోర్‌తోపాటు పలువురు విద్యార్థులపైనా పోలీసులు కేసులు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు.

# అమనగల్ పట్టణంలో అయ్యప్ప కొండపైన అయ్యప్ప మహా పడి పూజ





అమనగల్ 30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
అమనగల్ పట్టణంలో బీజేపీ నాయకుడు తల్లోజు ఆచారీ గారి ఆధ్వర్యంలో అయ్యప్ప కొండ పైన నిన్న ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. స్వాముల మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తితో కన్నులపండుగా వాతావరణం నెలకొన్నది. శ్రీశైలం స్వామి ,కిరణ్ స్వామి,వంశి స్వామి, ఏలే నరేష్ స్వామి,బండి నరేష్ స్వామి, టిల్లు యాదవ్ స్వామి ,శివదీప్ స్వామి , బంటి యాదవ్ స్వామి ,లడ్డు గౌడ్ స్వామి,శివ యాదవ్ స్వామి, పద్మ అనిల్ స్వామి



అనేక స్వాముల పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి ఎన్నో రకాల పులు పండ్లతో అభిషేకం చేయడం జరిగింది.

# ఏపీకి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు

## క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ
## ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి



అమరావతి,30 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీలో పలు ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబు రూపకల్పన చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఏపీకి మరో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. పెట్టుబడులు ఏపీకి రావడం వల్ల 2,63,411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకనున్నాయి క్లీన్ ఎనర్జీ పాలసీతో ఏపీకి పలు సంస్థలు క్యూ కడుతన్నాయి. ఎస్ఐపిఎస్ సమావేశంలో పెట్టుబడులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీవైపు పయనిస్తుందని తెలిపారు. ఏపీ ఆ దిశగా ఆలోచనలు చేయాల్సి ఉందన్నారు. యూనిట్ విద్యుత్ ధర రూ. 5.18 నుంచి రూ. 4.80కు తగ్గించడం లక్ష్యమని చెప్పారు. యూనిట్ విద్యుత్ ధర తగ్గించేందుకు వినూత్న యోచనలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో విద్యుత్ రంగంలో వినూత్న మార్పు చూస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన ఉంటుందని తెలిపారు. అధికారులు తమ పనితీరుతో ప్రజలను మెప్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. దీంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు దేశ, విదేశీ కంపెనీలు సైతం క్యూ కట్టాయి. అందులోభాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి లూలు సంస్థ వెళ్లి పోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తన సంస్థలను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. అయితే వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి వచ్చింది లేదు. అలాగే లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు తరలి వెళ్లారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గ్రహించారు. అందుకే.. ఈ ఏడాది మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతున్నాయి.



# కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ ఈ చిన్నది

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. కొత్త భామలు మంచి అవకాశాలు అందుకుంటూ రాణిస్తున్నారు. సీనియర్ హీరోయిన్స్ తో పోటీపడుతూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అందం, అభినయం ఉన్న అమ్మాయిలను మనవాళ్లు ఎప్పుడూ ఆదరిస్తునే ఉంటారు. అలా ఎంతో మంది ముద్దుగుమ్మలు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుంటారు. అన్నీ కలిసిస్తే దశాబ్దాల పాటు వారికి అవకాశాలు వెల్లువలా వస్తాయి. ఇప్పటికే చాలా మంది భామలు ఏళ్ల తరబడి హీరోయిన్స్ గా రాణిస్తున్నారు. శ్రియ, త్రిష, నయనతార, కాజల్ వంటి హీరోయిన్స్ ఆ కోవకు చెందినవారే. ఇప్పుడు చాలా మంది భామలు కూడా వీరినే ఫాలో అవుతున్నారు. ఇప్పుడు ఓ అమ్మాయి తెలుగు కుర్రాళ్లకు మోస్ట్ వాంటెడ్ క్వీన్‌గా మారింది. తన అందంతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది. ఆ ఫోటోలను వాల్ పేపర్ కింద పెట్టుకుంటున్నారు చాలామంది.అలా ఈ పైన ఫొటోలో కనిపిస్తున్న చిన్నారి కూడా కొంతకాలం క్రితం టాలీవుడ్?కు ఎంటరయ్యింది?. 2018లో ఫెమినా మిస్ ఇండియా విజేతగా, మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ రన్నరప్?గా నిలిచింది. సుశాంత్ హీరోగా చేసిన ఓ సినిమాలో హీరోయిన్?గా చేసింది. సినిమా పెద్దగా ఆడకపోయినప్పటికీ ఈ బ్యూటీ స్క్రీన్ ప్రజెన్స్‌కు మంచి మార్కులే పడ్డాయి. అదే ఈ అమ్మడి తొలి సినిమా. . 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించింది ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో తన అందంతో కవ్వించింది. ధమాకా సినిమాలో మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాల్లో నటించింది. వీరితో పాటు తమిళ్ స్టార్ హీరో దళపతి విజయ్ నటించిన గోట్ సినిమాలో నటించింది. అలాగే విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలుగా నటించిన సినిమాల్లోనూ చేసి మెప్పించింది. ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉంది.




# నెంబర్‌వన్ స్థానంలో నిలిచిన కల్కి 2898 ఏడీ చిత్రం

ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ప్రతి సంవత్సరం దేశంలోని సినిమాల క్రేజ్ గురించి సర్వే నిర్వహించి.. మోస్ట్ పాపులర్ విభాగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న సినిమాల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన సినిమాల జాబితాను ఐఎండీబీ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం అగ్ర స్థానంలో ఉండగా.. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న 'స్త్రీ 2' రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్‌లో ఉన్న సినిమాలు ఒకసారి చూసుకుంటే.! ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ. ది గ్రేట్ లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, హీరోయిన్ దీపిక పదుకొనే వంటి గొప్ప యాక్టర్స్ నటించిన ఈ చిత్రం జూన్ 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకొవడమే కాకుండా.. రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో టాప్ పోజిషన్‌లో నిలిచింది.

# వైవిధ్యభరితమైన పాత్రలో వస్తున్న అనుష్క 'ఘాటీ'

కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్ధం, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. ట్కక్లైమాక్స్ షూట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి ట్కక్లైమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న విషయం తెలిసిందే.






# చెంచుల యువరాణిగా ప్రీతి ముకుందన్.. కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు.హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న ప్రీతి ముకుందన్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో ప్రీతి కన్నప్ప ఇష్టసఖి, చెంచుల యువరాణి నెమలి పాత్రలో నటిస్తుంది. 'అందంలో సహజం.. తెగింపులో సాహసం.. ప్రేమలో అసాధారణం.. భక్తిలో పారవశ్యం.. కన్నప్పకి సర్వస్వం చెంచుల యువరాణి నెమలి అంటూ" ప్రీతి ముకుందన్ ఫస్ట్‌లుక్‌ను పంచుకుంది.